


# విభారె

తెలుగు దినపత్రిక


VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం16 డిసెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 113 పేజీలు : 4 వెల : రూ 3-00


# ఓబీసీ కులగణనకు 'నో' చెప్పిన కేంద్రం



న్యూఢిల్లీ: దేశంలో వెనుకబడిన కులాల జనాభా గణనకు జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) సరైన సాధనం కాదని హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన జనాభాను మినహా కులాలవారీగా జనాభా లెక్కలను సేకరించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరిపిన మీదట జనాభా లెక్కల సేకరణకు ప్రభుత్వం షెడ్యూలును రూపొందిస్తుందని మంత్రి తెలిపారు. బీసీ జనాభా లెక్క తేల్చేందుకు వీలుగా సెన్సెస్‌లో కులగణన జరిపించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ఆమోదించిన విషయం హోం మంత్రిత్వ శాఖకు తెలుసునని చెప్పారు. దేశంలో జనాభా సంఖ్యను లేదా ఏదైనా సామాజిక వర్గానికి సంబంధించిన జనాభాను లెక్కించడం నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) ఉద్దేశం కాదని మంత్రి అన్నారు. వర్గీకరణ అవసరాల కోసమే ఎన్ఎస్ఎస్ ఇంటింటి సర్వే చేపడుతుందని వెల్లడించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద మెటీరియల్, అడ్మినిస్ట్రేటివ్ కాంపోనెంట్ల కింద

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు 1,341 కోట్లు ఉన్నట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి బుధవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్న, అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. మెటీరియల్, అడ్మినిస్ట్రేటివ్ కాంపోనెంట్ల కింద చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదన పంపినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మార్గదర్శకాలను అనుసరిస్తూ సవివరమైన ప్రతిపాదన పంపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. నరేగా కింద లేబర్ కాంపోనెంట్ కింద రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిలు ఏమీ లేవని ఆయన స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 2013-14లో విశాఖపట్నం జిల్లాలో 79 కోట్లతో 53 వేల హెక్టార్లలో 15 వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడానికి భూ వనరుల శాఖ ఆమోదం తెలిపిందని గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే తెలిపారు. రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ 2015-16లో ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగమైందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అందిన సమాచారం మేరకు విశాఖ జిల్లాలో చేపట్టిన 15 ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయి. కోవిడ్ మహమ్మారి కారణంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితుల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం వీటని పూర్తి చేయలేకపోయింది. అందువలన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గుడువును 2022 మార్చి వరకు పొడిగించినట్లు మంత్రి తెలిపారు.

# జల్లేరులో ఘోర ప్రమాదం

### 10కి చేరిన మృతులు

ఏలూరు, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం జల్లేరులో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ వంతెన రెయిలింగ్‌ను ఢీకొని ఆర్టీసీ బస్సు వాగులో పడిన ఘటనలో పది మంది దుర్మరణం చెందారు. మరో 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కాగా.. బస్సు వేలేరుపాడు నుంచి జంగారెడ్డిగూడెం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు డ్రైవర్ సహా 9 మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. మరొకరు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు





**మంత్రి ఆళ్లనాని తీవ్రగ్ర్భాంతి**

జిల్లేరు వాగులో బస్సు బోల్తా ఘటనలో 10 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి**

బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను మంత్రి ఆళ్ల నాని అదేశించారు. ఈ ప్రమాదంలో 20మందికి పైగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం కోసం జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు వెంటనే ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి ఆళ్ల నాని ఆదేశించారు.

## సామాన్యుడు రాజధానిలో ఉండలేని పరిస్థితి: మంత్రి సుచరిత

గుంటూరు: రాష్ట్రంలోని సామాన్యుడు రాజధానిలో ఉండలేని పరిస్థితిని గత ప్రభుత్వ నాయకులు తీసుకొచ్చారని హోం మంత్రి సుచరిత అన్నారు. నగరంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసీపీకి 2019లో అధికారం ఇచ్చారనన్నారు. ప్రజలకు



మంచి చేయడం చూసి టీడీపీ తట్టుకోలేపోతుందన్నారు. సీఎం జగన్‌ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారని ఆమె అన్నారు. కుప్పం ఓటమిపై ఆత్మపరిశీలన చేసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారన్నారు. చంద్రబాబును ఆసుపత్రిలో చూపించాలని కుటుంబ సభ్యులకు చెబుతున్నానని ఆమె పేర్కొన్నారు. జస్టిస్ చంద్రు చేసిన వ్యాఖ్యలను టీడీపీ నాయకులు తప్పుపడుతున్నారన్నారు. కానీ న్యాయ వ్యవస్థలు ఏవిధంగా ఉన్నాయో ఉన్నది ఉన్నట్లు రిటైర్డ్ జస్టిస్ చంద్రు చెప్పారని ఆమె పేర్కొన్నారు.

## మూక దాడులపై గణాంకాలు అందుబాటులో లేవు : కేంద్రం

న్యూఢిల్లీ : మూక దాడుల్లో మరణించిన లేదా గాయపడినవారి వివరాలను విడిగా నమోదు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం బుధవారం రాజ్యసభకు తెలిపింది. ఇటువంటి దాడులను నిరోధించే లక్ష్యంతో దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపింది. వదంతులు ప్రచారం కాకుండా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని సర్వీస్ ప్రొవైడర్లను అప్రమత్తం చేసినట్లు పేర్కొంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ బుధవారం రాజ్యసభలో ఓ ప్రశ్నకు సమాధానంగా మాట్లాడుతూ, మూక దాడుల్లో మరణించిన లేదా గాయపడినవారి సమాచారాన్ని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ప్రత్యేకంగా నిర్వహించడం లేదన్నారు. మూక దాడుల జాఢ్యాన్ని నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సామూహిక హింస, మూక దాడులను ప్రేరేపించే విధంగా వదంతులు ప్రచారం కాకుండా చర్యలు తీసుకోవాలని సర్వీస్ ప్రొవైడర్లను కోరినట్లు చెప్పారు. మూక దాడులను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ 2019 జూలై 23, సెప్టెంబరు 25 తేదీల్లో రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. భారత శిక్షా స్మృతి, ప్రత్యేక చట్టాలు, స్థానిక చట్టాల ప్రకారం వివిధ నేరాల శీర్షికల క్రింద రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు అందజేసిన సమాచారాన్ని ఎన్‌సీఆర్‌బీ ప్రచురిస్తుందని వివరించారు. మూక దాడుల్లో మరణించిన లేదా గాయపడినవారి సమాచారాన్ని విడిగా ఎన్‌సీఆర్‌బీ నిర్వహించడం లేదని తెలిపారు.



## కెప్టెన్ వరుణ్ సింగ్ మృతి పట్ల ఏపీ గవర్నర్ ఆవేదన



అమరావతి: భారత వాయు సేన (ఐఏఎఫ్) గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ మృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆవేదన వ్యక్తం చేశారు. వరుణ్ సింగ్ భరతమాత సేవలో అసువులు బాసారని, దేశ ప్రజలు వారిని ఎప్పటికీ మరువరన్నారు. వరుణ్ సేవలు చిరస్మరణీయమన్న గవర్నర్ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డిసెంబరు 8న తమిళనాడులోని కూనూరు వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వరుణ్ సింగ్ చికిత్స పొందుతూ బుధవారం తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. హెలికాప్టర్ ప్రమాదంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్, ఆయన సతీమణి మధులిక సహా 13 మంది అమరులయ్యారు. ఈ హెలికాప్టర్లో ప్రయాణించిన వారిలో కేవలం వరుణ్ సింగ్ మాత్రమే కాలిన గాయాలతో మృత్యువుతో పోరాడారు. ధైర్యసాహసాలతో దేశానికి సేవ చేసిన వరుణ్ సింగ్ కోలుకుంటారని భావిస్తున్న తరుణంలో మృతి చెందటం అత్యంత బాధాకరమని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్ భవన్ నుంచి బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

### ఆర్టీసి ద్వారా డీజిల్ సరఫరా

గుంటూరు, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రభుత్వ శాఖల వాహనాలకు ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా డీజిల్‌ను సరఫరా చేయాలని ప్రతిపాదనలు పంపినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఆర్టీసి బస్సులకు ఇస్తున్న డీజిల్ లో పెట్రోలియం సంస్థలు కొంత రాయితీ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం లో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలకు ఆ డీజిల్ ను వాడాలని నిర్ణయం తీసుకుంది. దీనికోసం ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. అయితే డీజిల్ సరఫరా పై ఆర్టీసి మాత్రం ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది.

## సీఎం జగన్‌గ్ర్భాంతి.. రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా

అమరావతి: పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం జల్లేరు వాగులో బస్సు పడిపోయిన ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లేరు వాగులో బస్సు బోల్తా ఘటనలో 10 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని తీవ్రగ్ర్భాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను మంత్రి ఆళ్ల నాని అదేశించారు. ఈ ప్రమాదంలో 20మందికి పైగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం కోసం జంగారెడ్డిగూడెం గవర్నమెంట్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా అధికారులు వెంటనే ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి ఆళ్ల నాని ఆదేశించారు.



## నిరుపేదల గూడు గోడు వినిపించదా ముఖ్యమంత్రి గారూ..

-దశాబ్దాలుగా నివసిస్తున్న వారిని ఇళ్లు వదిలి వెళ్లాలని ఈ నోటీసులేంటి?

-కురగల్లు గ్రామంలో 226 మంది పేదలకు న్యాయం చేయాలి

-తహశీల్దార్‌ని కోరిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



మంగళగిరి నిరుపేదల గూడు గోడు ముఖ్యమంత్రిగారికి వినిపించదా అని ప్రశ్నించారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలో సమారు 226 మంది తమ గోడును లోకేష్ ఎదుట వెళ్లబోసుకున్నారు. దశాబ్దాలుగా తాము ఇళ్లు కట్టుకుని వుంటున్నామని, ఇప్పుడు హఠాత్తుగా ప్రభుత్వభూమిలో వుంటున్నారని, ఉన్నఫళంగా ఖాళీచేయాలని నోటీసులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కురగల్లు బాధితులతో మంగళగిరి అంబేద్కర్ విగ్రహం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లిన నారా లోకేష్..తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అధికారులు మానవత్వంతో ఆలోచించి నిరుపేదల ఇంటి సమస్యని పరిష్కరించాలని కోరారు. టిడిపి ప్రభుత్వహయాంలో కొండపోరంబోకు భూముల్లో నివసిస్తున్న పేదలకు పట్టాలిచ్చామని, అదేవిధంగా వీరికి పట్టాలివ్వాలని కోరారు. రాజధాని ప్రాంతంలో పేదల ఇళ్లు తొలగింపు లక్ష్యంగా అధికార పార్టీ, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి పనిచేస్తున్నారని ఈ తొలగింపులు స్పష్టం చేస్తున్నాయన్నారు. సీఆర్డీఎ పరిధిలో పేదలు ఇళ్లు తొలగింపునకు నోటిసు ఇచ్చే అధికారం స్థానిక రెవెన్యూ అధికారులకు లేదని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురగల్లు బాధితులకి న్యాయం జరిగేవరకూ అండగా వుంటానని, న్యాయపోరాటానికి పూర్తిసహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## గవర్నర్‌ను పరామర్శించిన సీఎం జగన్



విజయవాడ: గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల కరోనా నుంచి కోలుకున్న గవర్నర్.. హైదరాబాద్‌లో చికిత్స అనంతరం విజయవాడకు చేరకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ గవర్నర్‌ను కలిసి ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా, గవర్నర్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురైన సంగతి తెలిసిందే.

# సంపాదకీయం

గురువారం 16 డిసెంబరు 2021

## వాయిదాలు.. వరమా... శాపమా

దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చరిత్ర మరే పార్టీకి లేదంటే అతిశయోక్తి కాదేమో. అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కొంతకాలంగా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోంది. వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారాన్ని కోల్పోవడం ఆపార్టీపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతోంది. క్రమంగా రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ పట్టుకోల్పోతుండటంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలు ఆపార్టీకి కీలకంగా మారాయి. అయితే మోదీ–అమిత్ షా హవా ముందు కాంగ్రెస్ వ్యూహాలు పని చేయడం లేదని తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ అధిష్టానం పార్టీని ఎలా గాడిన పెడుతుందనేది ఆసక్తిని రేపుతోంది. యూపీఏ హయాంలో కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీ నడిపించారు. దశాబ్దకాలానికి పైగా ఆమె కాంగ్రెస్ అధ్యక్ష పదవీలో కొనసాగుతున్నారు. వయస్సు పైబడటం, అనారోగ్య కారణాలతో ఆమె ఆ పదవీ నుంచి తప్పుకొని రాహుల్ గాంధీకి ఆ బాధ్యతను అప్పగించారు. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం పాలైంది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ఆయన కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను నుంచి తప్పుకున్నారు. నాటి నుంచి కాంగ్రెస్ పార్టీకి శాశ్వత అధ్యక్షుడు లేకుండా పోయారు. నాటి నుంచి సోనియా గాంధీనే తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇదే అదునుగా కాంగ్రెస్ లోని 23మంది సీనియర్లు పార్టీకి వ్యతిరేకంగా పావులు కదపడం ఆపార్టీలో కలకలాన్ని సృష్టించింది. కాంగ్రెస్ అధ్యక్ష పదవీకి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని వారంతా డిమాండ్ చేస్తూ అప్పట్లో లేఖాస్త్రాన్ని సంధించారు. అయితే రాహుల్ గాంధీ పార్టీ బాధ్యతలు చేపట్టేందుకు సుముఖంగా లేకపోవడంతో ప్రతిష్టంభన నెలకొంది. ఈ నేపథ్యంలో సోనియాగాంధీ సీనియర్లతో చర్చించి వివాదం సర్దుమణిగేలా చేశారు. కాగా రాహుల్ గాంధీ అధ్యక్ష పదవీలో లేకపోయినా ఆయన చెప్పిన విధానంగానే పార్టీలో మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. తాజాగా సీడబ్ల్యూసీ సమావేశం జరుగగా అధ్యక్ష ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగింది. సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ గాంధీని అధ్యక్ష పదవీ కోసం సీనియర్లు ప్రతిపాదించగా ఆయన దాటవేసే ప్రయత్నం చేశారు. రాహుల్ అధ్యక్ష బాధ్యతలు తీసుకోవడానికి సుముఖంగా లేకపోవడంతో సోనియాగాంధీనే అధ్యక్ష పదవీని చేపట్టారు. 2022 వరకు తానే అధ్యక్ష పదవీ ఉండబోతున్నట్లు స్పష్టం చేశారు. దీంతో ఆమె తరువాత అధ్యక్ష బాధ్యతలను రాహుల్ గాంధీ చేపట్టేలా సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. అయితే రాహుల్ గాంధీ మాత్రం గతంలో కంటే రాజకీయాల్లో యాక్టివ్ గా ఉంటున్నారు. పార్టీకి సంబంధించిన కీలక విషయాలు మినహా అన్ని రాహుల్ గాంధీనే దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇక త్వరలోనే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల జరుగనున్నాయి. ఈ ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ భుజన మోస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ ఎన్నికల్లో సక్సస్ అవుతుందని ఆపార్టీ సీనియర్లు భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని రాహుల్ గాంధీ భావిస్తున్నారు. రాహుల్ అధ్యక్ష పదవీలో లేకున్నప్పటికీ అనధికారికంగా ఆయన మాటే కాంగ్రెస్ లో శాసనంగా నడుస్తోంది. దాదాపు 90శాతం కాంగ్రెస్ నేతలు ఆయన నాయకత్వానికే మద్దతు తెలుపుతున్నారు. అయినా ఆయన అధ్యక్ష పదవీ చేపట్టేందుకు నిరాకరిస్తుండటం గమనార్హం. అయితే రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం కాంగ్రెస్ వరమా? లేదంటే శాపమా? అనేది మాత్రంలో భవిష్యత్తులో తేలనుంది.

## వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా దుర్గమ్మ ఆలయం

విజయవాడ, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)వాళ్లంతా ఏపీలోని కీలక ఆలయానికి చెందిన పాలకవర్గ సభ్యులు. పైగా అధికారపార్టీ నేతలు. సమావేశాల్లో దున్నేయొచ్చని.. కనుసైగలతో శాసించొచ్చని ఎన్నో లెక్కలు వేసుకున్నారట. కానీ.. టీ.. కాఫీలకే పరిమితమై ఉస్సూరుమంటున్నారు. ఇంతకీ ఏంటా ఆలయం.. ఎవరా పాలకవర్గ సభ్యులు? బెజవాడ ఇంద్రకీలాద్రి. ఏపీలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటి. నిత్యం భక్తులతో రద్దీగా ఉండే కనకదుర్గమ్మ గుడిలో.. గతంలో వివాదాలు అదేస్థాయిలో ఉండేవి. ఈ ఆలయానికి 15 మంది పాలకవర్గ సభ్యులు ఉన్నారు. పైలా స్వామినాయుడు ఛైర్మన్. ఆలయంలో ఎదురయ్యే సమస్యలను.. అక్కడ గుర్తించిన లోపాలను భక్తులు తమకు అందుబాటులో ఉండే పాలకవర్గ సభ్యులకు చెబుతుంటారు. అధికారులకు చెబితే సమస్యలపై దృష్టి పెడతారో లేదో అన్న అనుమానం వాళ్లది. భక్తుల ఆలోచన ఎలా ఉన్నా.. పాలకవర్గ సభ్యులను గుడిలో అస్సలు పట్టించుకోవడం లేదట. అంతా వెళ్లి ఈవో భ్రమరాంబకు మొరపెట్టుకుంటున్న పరిస్థితి ఉందట. దుర్గగుడిలో ఏ పనిచెయ్యాలన్నా.. ఈవో చెబితేనే చేస్తారని టాక్. ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ పైలా స్వామినాయుడు మాటను సైతం ఎవరూ పట్టించుకోవడం లేదట. చివరకు బోర్డు సమావేశంలో సభ్యులు చేసిన సూచనలు లెక్క చేయడం లేదని చెబుతున్నారు. బాత్రూమ్‌లు క్లీన్ చేయాలన్నా ఈవోనే చెప్పాలట. ఆలయ ప్రాంగణంలో సూచికల బోర్డులు పెట్టాలని ఎప్పుడో దసరా ఉత్సవాల్లో చెబితే.. ఇంత వరకు అతీగతీ లేదని సమాచారం. ఘాట్‌రోడ్డు, మహామండపం వైపు ఉన్న సమస్యలు పరిష్కరించాలని చెప్పి 3 నెలలైనా.. పనులు ఒక్క అడుగు ముందుకు పడలేదట. దీంతో ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు ఉన్న విలువ పాలకమండలికి లేదా అని సభ్యులు గొగ్గోలు పెడుతున్న పరిస్థితి ఉంది. ఆలయంలో జరిగే అభివృద్ధి పనులు.. టెండర్ల విషయాలు పాలకమండలికి చెప్పడం లేదట. ఒకవేళ సభ్యులు చొరవ తీసుకుని అధికారుల దగ్గరకు వెళ్లి ప్రశ్నించినా సమాధానం ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విజయవాడ రాజరాజేశ్వరిపేటలో దేవస్థానం భూమి కబ్జా అవుతోందని విజిలెన్స్ విభాగానికి బోర్డు సభ్యులు చెప్పినా చర్యలు తీసుకోలేదట. పాలకమండలి సమావేశాల సమయంలో తప్ప తమ ఊసే ఉండటం లేదని వాపోతున్నారట బోర్డు సభ్యులు. మీటింగ్‌కు రావడం.. టీ.. కాఫీలు తాగి వెళ్లడం తప్ప మరో పని లేదట. ప్రస్తుత పాలకమండలి పదవీకాలం మరో రెండు నెలల్లో ముగియనుంది. ఆ కారణమో ఏమో.. బోర్డులో ఛైర్మన్ సహా ఎవరినీ పట్టించుకోవడం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ అనుమానంతోనే సభ్యులంతా కలిసి ఈవో దగ్గరకు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నట్టు తెలుస్తోంది. తమ అవసరం ఉన్నా లేకపోయినా.. పదవీకాలంలో ఉన్నంత వరకు తమ సూచనలు.. సలహాలు పాటించాలని.. కనీస గౌరవం ఇవ్వాలని వేడుకున్నారట.

# పవన్ ఫిక్స్... అయిపోయారే



విజయవాడ, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కల్యాణ్ పది గంటల దీక్ష చేశారు. అయితే ఈ దీక్ష సందర్భంగా రెండు అంశాలు స్పష్టంగా తెలిశాయి. ఒకటి వైసీపీతో వచ్చే ఎన్నికల్లో తాడోపేడో తేల్చుకోవడం. రెండోది టీడీపీకి సానుకూలంగా ఉన్నానని పరోక్షంగా చెప్పడం. చాలా రోజుల నుంచి వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ పొత్తు ఉంటుందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కింది స్థాయిలో రెండు పార్టీల నేతలు పొత్తు పెట్టుకున్నారు. వైసీపీని గద్దె దించాలంటే టీడీపీతో కలసి వెళ్లడమే మంచిదని డిసైడ్ అయ్యారు పవన్ కల్యాణ్. డెడ్ లైన్ లు పెట్టకుండానే... అందులో భాగంగానే తొలుత తాను పార్టీని పటిష్టం చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్లు కన్పించింది. వైసీపీ మూడు రాజధానుల అంశంతో దెబ్బతింటామని భావించిన పవన్ కల్యాణ్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో దీక్ష చేశారు. ఇందులో కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే తప్పు అని చెప్పారు. అఖిలపక్షం కోసం డిమాండ్ చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి డెడ్ లైన్ లు పెట్టకుండానే ముగించారు. రాయలసీమ కోసం రైతు సదస్సులను నిర్వహిస్తానని పవన్ కల్యాణ్ దీక్ష విరమణ సమయంలో ప్రకటించారు. ఇక వైసీపీ ఉంటే రాష్ట్రం బాగుపడదని పవన్ కల్యాణ్ పదే పదే చెప్పారు. సినిమా టిక్కెట్ల నుంచి మద్యం ధరల వరకూ అంతా దోపిడీయేనని చెప్పారు. వైసీపీని వచ్చే ఎన్నికల్లో గద్దె దించితేనే రాష్ట్రానికి మంచి రోజులని చెప్పారు. మరోవైపు తనకు కులం, మతం అంటూ ఏమీ లేవన్నారు. వైసీపీ ఒక కులాన్ని టార్గెట్ చేసిందని పరోక్షంగా కమ్మ సామాజికవర్గానికి పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి అసెంబ్లీలో జరిగిన అన్యాయాన్ని కూడా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఏతా వాతా తేలిందేంటంటే.... పవన్ కల్యాణ్ రెండు పార్టీలతో కలసి ముందుకు వెళ్లాలన్న భావనతో ఉన్నట్లు కన్పించింది. అటు మోదీ, అమిత్ షాలను పొగుడుతూనే, చంద్రబాబు ప్రస్తావన లేకుండానే పరోక్ష మద్దతు తెలపడంతో ఈసారి జనసేన, బీజేపీ, టీడీపీ లు కలసి వెళ్లే అవకాశాలున్నాయని చెప్పకనే చెప్పారు. కానీ మూడు నెలలకొకసారి మేకప్ తీసి జనం ముందుకు వచ్చే పవన్ కల్యాణ్ ఏ మేరకు ఈసారి ఎన్నికల్లో సక్సెస్ అవుతారన్నది చూడాల్సి ఉంది.

# మున్సిపల్ స్కూళ్ల కష్టాలు ఇంతింత కాదయా



గుంటూరు, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)మున్సిపల్ విద్యలో 3,4,5 తరగతులను హైస్కూళ్లకు తరలించడం వల్ల గదుల కొరత తీవ్రంగా ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా 3,4,5 తరగతులను హైస్కూళ్లకు తరలించడం ప్రారంభమైంది. తరగతుల తరలింపు వల్ల రాష్ట్రవ్యాప్తంగా 1,200 గదులు హైస్కూళ్లలో అదనంగా నిర్మించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. నిర్మాణానికి అవసరమైన ఖాళీ స్థలాలు హైస్కూళ్లలో లేని పరిస్థితి నెలకొంది. విద్యార్థులు భోజనం చేసేందుకు, వారికి సరిపడ మరుగుదొడ్ల నిర్మాణానికే స్థలాలు లేవని, ఇప్పుడు గదుల నిర్మాణం ఎలా చేపట్టాలని అధికారులు ఆలోచన చేస్తున్నారు. మరోవైపు టీచర్ల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పాఠశాలల్లో 2,100 మంది టీచర్ల కొరత ఉందని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలో ఉన్న 2,115 మున్సిపల్ పాఠశాలల్లో 3,380,47 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 2లక్షల మంది విద్యారులు చదువుతున్నారు. వీటిల్లో 3,4,5 తరగతులు చదివే విద్యార్థులు సుమారు లక్ష మంది ఉంటారు. వీరిని ఇప్పుడు హైస్కూళ్లకు అధికారులు తరలిస్తున్నారు. గుంటూరు నగరంలో గుజ్జనగుళ్లలోని ప్రాథమిక పాఠశాలలోని 165 మంది 3,4,5 తరగతుల విద్యార్థులను పక్కనే ఉన్న ఎస్ఆర్ఆర్ హైస్కూల్‌కు తరలించారు. ఇప్పటికే ఉన్న విద్యార్థుల కోసం 4 అదనపు గదులు అవసరం. ఇప్పుడు తరగతుల తరలించడం వల్ల అదనంగా మరో 4 గదులు నిర్మించాల్సి ఉంటుంది. అయితే నిర్మించేందుకు అవసరమైన ఖాళీ స్థలం లేదు. ఇదే జిల్లా మంగళగిరి పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో 1,050 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆ పాఠశాలకు రోడ్డుకు అవతల వైపు ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో 350 మంది 3,4,5 తరగతుల విద్యార్థులు చదువుతున్నారు. ఈ హైస్కూల్‌లో 20 తరగతి గదులు ఉన్నా విద్యార్థులకు చాలని పరిస్థితి ఉంది. ఇప్పుడు తరలింపు ప్రక్రియ వల్ల మరో 20 గదులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. మరోవైపు ఇదే స్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోంది. 30 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం 9 మంది మాత్రమే రెగ్యులర్‌గా పనిచేస్తున్నారు. విద్యా వలంటీర్లు 12 మంది పనిచేస్తున్నారు. విజయవాడలోని గవర్నర్ పేటలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఉన్న విద్యార్థులకే సరిపడ తరగతి గదులు లేక వరండాలో తరగతులు బోధిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పుడు పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలను తరలించేందుకు అధికారులు మ్యాపింగ్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ హైస్కూళ్లలో ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా గదులు నిర్మించకుండా తరలిస్తే ఇరుకు గదుల్లోనే బోధించాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

# వారం రోజులు డెడ్ లైన్

### అప్పుల కోసం తిప్పలు

విజయవాడ, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నురచి రావాల్సిన బకాయిలను వసూలు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థలైన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, గ్రామీణ విద్యుదీకరణ సంస్థలు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నిసార్లు గడువు ఇచ్చినా ఫలితం లేకవడంతో ఇక న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించాయి. ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంకరప్టసీ చట్టాన్ని కూడా ప్రయోగిస్తామని తేల్చిచెప్పాయి. దీరతో రాష్ట్ర ఇంధన శాఖ అధికారులు బకాయిలకు చెల్లించాల్సిన నిధుల కోసం ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. ఆర్థికశాఖపైనా ఒత్తిడి తీసుకురావాలని యోచిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం గత కొన్నేళ్లుగా జెన్‌కో, పవర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు కేంద్ర సంస్థల నురచి రుణాలు తీసుకున్నాయి. అయితే సకాలంలో వాటి కిస్తీలు చెల్లించకపోవడంతో చాలా మొత్తం ఓవర్‌డ్యూస్‌గానే కొనసాగుతున్నాయి. చివరికి వాటిల్లో కొన్ని ఎన్‌పిఎ (నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్)గా కూడా మారిపోయాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర అధికారులు కొద్ది రోజుల క్రితం ఆర్ఇసి, పిఎఫ్‌సి అధికారులతో చర్చించి వాయిదాల పద్ధతిలో బకాయిలు చెల్లించేందుకు అంగీకరించినట్లు తెలిసింది. అయినప్పటికీ నిర్దిష్ట సమయంలోగా వాయిదాలు చెల్లించకపోవడంతో మరోసారి రాష్ట్ర జెన్‌కో అధికారులకు లేఖలు రాసాయి. ఈ సందర్భంగా డిసెంబర్ 24 వరకు గడువు విధించాయి. ఈ లోగా చెల్లించకపోతే న్యాయపరమైన చర్యలకు దిగుతామని తేల్చిచెప్పాయి. ఇప్పటికే రూ.17,781 కోట్లు రుణాలుగా ఇచ్చినట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేర్కొంది. ఇందులో బకాయిలు కోసం ఈ ఏడాది జులై 21 నురచి ఆరు సార్లు డిమాండ్ నోటీసులు జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అభియోగం. చివరకు ఇటీవల జరిగిన చర్చల ఫలితంగా నవంబర్ 29న రూ.354.62 కోట్లు, 30వ తేదీన రూ.328.45 కోట్లు తమకు చెల్లించినట్లు వివరించింది. డిసెంబర్ ఒకటి నాటికి ఇంకా తమకు రూ.1162.86 కోట్లు బకాయి రావాల్సి ఉందని పిఎఫ్‌సి పేర్కొంది. ఆర్ఇసి కూడా ఇదే హెచ్చరికలు చేసింది. తాము రూ.17,184 కోట్ల వరకు రుణాలు ఇచ్చామని, అవి ఓవర్‌డ్యూస్‌గానే కాకుండా ఎన్‌పిఎలోకి కూడా చేరుతున్నాయని తన లేఖలో పేర్కొంది. నవంబర్ 30న రూ.310.42 కోట్లు, 29న రూ.35 కోట్లు జమయ్యాయని, మిగిలిన రూ.141.97 కోట్లు ఇంకా రాలేదని పేర్కొంది. ఈ మొత్తం 24వ తేదీలోగా చెల్లించకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కాగా గత నెలాఖరులో పిఎఫ్‌సి, ఆర్ఇసి అధికారులు రాష్ట్రానికి వచ్చి ఇక్కడి జెన్‌కో అధికారులతోపాటు నేరుగా సిఎస్, సిఎంలతో కూడా చర్చలు జరిపారు. అనంతరం బకాయిల కోసం రెండు సంస్థలూ ఒకేరోజు లేఖలు రాయడం, ఒకే అంశాలతో రాయడం, ఒకే తేదీని డెడ్‌లైన్‌గా ప్రకటించడం గమనార్హం. లేఖలోని వాక్యాలు కూడా ఒకేవిధంగా ఉన్నాయి. మళ్లీ ఎన్‌పిఎలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉండడం, కేంద్ర సంస్థలు న్యాయ చర్యలకు సిద్ధమవుతుండడంతో పాత బకాయిల చెల్లింపులపై జెన్‌కో, పవర్ డెవలప్‌మెంట్ సంస్థ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు

## కమలం రాష్ట్రకమిటీలోరెడ్ల లేరు

విజయవాడ, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)ఏపీ వ్యవహారాలపై దృష్టిసారించిన బీజేపీ హైకమాండ్ రీసెంట్ గా జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో అమిత్ షా రాష్ట్ర నేతలకు యాక్టివ్ గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా కోర్ కమిటీని ప్రకటించినట్లు తెలుస్తోంది. తద్వారా భవిష్యత్తులో రాజకీయ నిర్ణయాలన్నీ ఈ కమిటీ ద్వారానే తీసుకునేందుకు వీలు కల్పించారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కమిటీని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటించిన కోర్ కమిటీలో 13 మంది సభ్యులు ముగ్గురు ప్రత్యేక ఆహ్వానితులు ఉన్నారు. పార్టీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి పురందరేశ్వరి, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాజ్యసభ ఎంపీలు జీవీఎల్, సీఎం రమేష్, టీజీ వెంకటేష్, సుజనా చౌదరి, రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, మధుకర్ జి, ఎమ్మెల్సీ మాధవ్, రేలంగి శ్రీదేవి, చంద్రమౌళి, నిమ్మక జయరాజు ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నేషనల్ జాయింట్ సెక్రటరీ శివ ప్రకాష్ జి, ఏపీ ఇంచార్జ్ మురళీధరన్, సహ ఇంఛార్జ్ సునీల్ దేవధర్ లకు చోటు కల్పించారు. అయితే ప్రకటించిన ఈ జాబితాలో ఒక్కరు కూడా రెడ్డి సామాజిక వర్గానికి చోటు ఇవ్వలేదని ఎట్టి పరిస్థితుల్లో రెడ్డి సామాజిక వర్గానికి చోటు ఇవ్వాలని బిజెపి నేత ఆదినారాయణ రెడ్డి డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.. కోర్ కమిటీలో నాకు చోటివ్వక పోయినా పర్లేదు అని అయితే బై రెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి కి చోటు కల్పించాలని సున్నితంగా డిమాండ్ చేశాడట. ఇప్పటికే బిజెపి లో కొన్ని సామాజిక వర్గాలికి ప్రాధాన్యం,పదవులు ఇచ్చారని కానీ రెడ్డి సామాజిక వర్గాన్ని కాస్త పక్కన పెట్టినట్లు భావించిన నేతలు ఇదే విషయంపై మల్లగుల్లాలు పడుతూ చివరికి పార్టీ పెద్దల దృష్టికి ఈ అంశాన్ని తీసుకు వెళ్లారట. ఏదైనా కార్యక్రమం పార్టీ తరఫున చేయాలనుకుంటే ఈ కోర్ కమిటీ కీలక పాత్ర పోషిస్తుంది. అందులో తమ వర్గానికి కూడా స్థానం కల్పించి నట్లయితే తమ రెడ్డి సామాజిక వర్గం కూడా మరింత యాక్టివ్‌గా పనిచేస్తుందనే మెసేజ్‌ని గట్టిగానే పార్టీ పెద్ద దగ్గరకు తీసుకెళ్లారట ఆదినారాయణ రెడ్డి. మరి బీజేపీ అధిష్టానం ఈ విషయంలో ఆలోచనలు చేసి రెడ్డి సామాజిక వర్గానికి కూడా జాబితాలో స్థానం కల్పిస్తుందో.. లేదో వేచి చూడాలి.

## జనం సొమ్ముతో జల్సా

శ్రీకాకుళం, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)జనం సొమ్ము కాజేసి జల్సాలు చేయడం, గుట్టురట్టువగానే పరారవడం కామనైపోతోంది. శ్రీకాకుళం జిల్లాలో ఓ పోస్టు మాస్టర్ ఏకంగా పదికోట్లకు పైగా నొక్కేశాడు. రెండు వేల మంది ఖాతాదారుల సొమ్మును కాజేశాడు. ఆముదాలవలస మండలం తోటాడ బ్రాంచ్‌లో బయటపడ్డ ఈ మోసం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శ్రీకాకుళం జిల్లా తోటాడ పోస్టు ఆఫీస్‌లో ఐదు గ్రామాల ప్రజలకు ఖాతాలున్నాయి. గోపీనగర్, అక్కివలస, మాసయ్యపేట, కొత్తరోడ్డు, తోటాడ గ్రామస్తులు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మంత్లీ డిపాజిట్లు కట్టుకున్నారు. ఇటీవల పోస్టుమాస్టర్ శశిభూషణరావు మరణించడం, అతని కుటుంబం ఊరు నుంచి పరారవడంతో ఈ మోసం బయటపడింది. పోస్టుమాస్టర్ మృతి చెందడంతో పాటు తమ పోస్ట్ ఆఫీస్ బుక్ లో ఉన్న లావాదేవీలు ఆన్‌లైన్‌లో పొందుపరచకపోవడంతో ఖాతాదారులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులకు బిత్తరపోయే నిజాలు గుర్తించారు. దీంతో బాధితులు? పోస్టల్ అధికారులు, పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు తోటాడ పోస్టు ఆఫీస్‌లో తనిఖీలు నిర్వహించి? పది కోట్ల రూపాయలకు పైగా కాజేసినట్టు తేల్చారు. రాగోలు గ్రామంలోని శశిభూషణరావు ఇంట్లో పోలీసులు సోదాలు చేపట్టారు. మరోవైపు పోస్ట్ మాస్టర్ నిర్వాకంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. ఎంతో నమ్మకంగా ఉండటంతో నగదును , చెల్లింపులు చేసామనీ, పోస్టుమార్టం నమ్మకంతో మా గొంతులు కోసారని వాపోతున్నారు. పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఖాతాదారులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇదిలావుంటే, ఈ పోస్ట్ ఆఫీస్ లో సుమారు 700 మంది ఖాతాదారులు ఉన్నట్లు వారి నుండి ఎంత మొత్తం ఎంత దారి మళ్లించారో పూర్తి వివరాలు దర్యాప్తు చేస్తే గాని తెలియదని పోస్టల్ ఉన్నతాధికారులు తెలిపారు. అలాగే గ్రామంలో పలువురు ఖాతాదారులు పుస్తకాలు డిపాజిట్ చేసిన పత్రాలను చూపడంతో భారీ స్థాయిలో పోస్ట్మాస్టర్ కుంభకోణానికి పాల్పడిన ట్లు గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాల్లో షాడో ఎమ్మెల్యేలు

శ్రీకాకుళం, డిసెంబర్ 15, (న్యూస్ పల్స్)గొర్లె కిరణ్‌కుమార్. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే. బయట వ్యక్తులు ఈ పేరే చెబుతారు. అదే ఎచ్చెర్ల నియెజకవర్గం వాసులైతే ఓం అనగానే టక్కున మరోపేరు చెబుతారు. అధికారుల బదిలీలు మొదలు.. సమీక్షల వరకు ఆయనే కానిచ్చేస్తుంటాడట. ఆయనే ఎచ్చెర్ల షాడో ఎమ్మెల్యే పిన్నింటి సాయి. నియోజకవర్గంలో అంతా సాయి మయం. సాయి మాటలేదంటే అక్కడ పూచిక పుల్ల కూడా కదలటానికి లేదట. ఓం కిరణ్‌కు షాడో సాయి స్వయాన మేనల్లుడు. అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్టు సొంత పార్టీ నేతలకు కనీసం ఎమ్మెల్యే కిరణ్ పలకరింపు కూడా దక్కడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎచ్చెర్ల.. శ్రీకాకుళం జిల్లా ముఖద్వారం. రాజకీయంగా గుర్తింపు కలిగిన నియోజకవర్గం. కావలి ప్రతిభాభారతి, కళా వెంకట్రావ్, కొండ్రు మురళీ మెహన్, గొర్లె శ్రీరాములు నాయుడు తదితరులు ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహించారు. నాడు జిల్లా రాజకీయాలను కనుసైగలతో శాసించిన గొర్లె శ్రీరాములు నాయుడు కటుంబానికే చెందిన కిరణ్ వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో వలస నేతలకు పట్టం గట్టిన ఎచ్చెర్ల వాసులు స్థానికుడైన కిరణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకోని మంచి మెజార్టీతో గెలిపించారు. గెలిచింది కిరణ్ కుమార్ అయితే అధికార దర్పాన్ని ప్రదర్శిస్తుంది.. చెలాయిస్తుంది మాత్రం ఆయన మేనల్లుడు పిన్నింటి సాయి. మామ మనసులో ఉన్నది మేనల్లుడు చేతల్లో చేస్తారట. ఆయన మాటకి ఏనాడూ అడ్డు చెప్పరట మామ కిరణ్. దీంతో అధికారులు, అనధికారులు అంతా కిరణ్ దర్శనం కావాలంటే సాయిని ప్రసన్నం చేసుకోక తప్పదట. మామాఅల్లుళ్ల కెమిస్ట్రీ పక్కన పెడితే.. ఎలక్షన్స్‌లో కష్టపడి పనిచేసిన కిందిస్థాయి నేతలకు ఎమ్మెల్యే అపాయింట్‌మెంట్ లేదని టాక్. బలమైన సామాజికవర్గానికి చెందిన కిరణ్ 2019లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో ఓటమితో.. ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు అన్నట్టు పదేపదే చెబుతూ ఉండేవారు. ఎమ్మెల్యే కావాలన్నది ఆయన బలమైన కోరికట. మరి ఎమ్మెల్యే అయ్యాను నా పదవి నాకు ఉంది.. నా పని ఎవరు చేస్తే ఏం అనుకున్నారో ఏమో.. మేనల్లుడికి ఆ పగ్గాలు ఇచ్చి పక్కకు తప్పుకొన్నారు కిరణ్. నేడు ఎమ్మెల్యే కిరణ్, ఆయన మేనల్లుడు సాయి తీరు చూస్తే ఇంకోసారి శాసన సభ్యుడిగా గెలిచే అవకాశం కిరణ్‌కు లేదని అనుచరులే తెగేసి చెబుతున్నారట. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న విధంగా ఇద్దరరూ వ్యవహరిస్తున్నారట. రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు.. భూ తగాదాలు తీర్చడంలో ఉన్న శ్రద్ధ ఎచ్చెర్లలో ప్రజా సమస్యలపై చూపెట్టడం లేదట.

# ఇంద్రకీలాద్రిలో బాలయ్య



విజయవాడ అఖండ సినిమా విజయంతో హీరో నందమూరి బాలకృష్ణ ఫుల్ జోష్ లో ఉన్నారు. సినిమా విజయంవంతం కావడంతో వరుసగా పలు ఆలయాల దర్శనం చేసుకుంటున్నారు. ఇప్పటికే విశాఖ సింహాద్రి అప్పన్నను దర్శించు కున్న బాలయ్య.. తాజాగా ఇంద్రకీలా ద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. బాలకృష్ణ నటించిన అఖండ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో బాలయ్య అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ రోజు ఉదయం బాలకృష్ణతో పాటు దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రమేష్ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి బాలకృష్ణ సంప్రదాయ దుస్తులతో వచ్చారు. బాలయ్యకు ఆలయ మర్యాదలతో దుర్గగుడి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాలయ్య. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి చిత్రపటంతో పాటు వేద ఆశీర్వచనం అందించారు. సనాతన ధర్మాన్ని చూపించిన సినిమా అఖండ అని అమ్మవారి ఆశీస్సులతో ప్రేక్షకులు విజయాన్ని అందించారని బాలకృష్ణ పేర్కొన్నారు. దర్శకులు ముందుకొచ్చి కథ నచ్చితే మల్టీస్టారర్ చేస్తానని ప్రకటించారు.

## మావోయిస్టు స్మారక స్థూపాలను ధ్వంసం చేసిన డీఆర్ జీ జవాన్లు

దంతేవాడ ఛత్తీస్ ఘఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా గోండేరాస్ గ్రామ అటవీ ప్రాంతంలో, పది లక్షల రివార్డ్ వున్న డివిజనల్ కమిటీ మెంబర్ వినోద్, ఐదు లక్షల రివార్డు వున్న గుండా దూర్ అనే మావోయిస్టు స్మారక స్థూపాలతో సహ మరోమూడు స్మారక స్థూపాలను డీఆర్ జీ పోలీసులు ధ్వంసం చేశారు. గోన్డేరాస్ అటవీప్రాంతంలో మావోయిస్టులు అమరులైన మావోయిస్టు నేత ల చిహ్నం గా ఈ స్తూపాలను ఏర్పాటు చేశారు. మావోయిస్టు కమాండర్ వినోద్ ఆ ప్రదేశంలో నే తీవ్ర అస్వస్థతతో మరణించగా,గుండాదూర్ ను పోలీసులు ఎన్కౌంటర్ లో ఇక్కడే కాల్చి చంపారు. అందుకే ఆదే స్థలంలో మావోయిస్టులు స్థూపాలను ఏర్పాటు చేసారు.

## వస్త్ర వ్యాపారులు ఆందోళన


విజయవాడ కృష్ణవేణి క్లాత్ మార్కెట్ లో వస్త్ర వ్యాపారులు ఆందోళన కు దిగారు. వస్త్రాల పై జియస్టీ 5నుండి 12శాతం పెంచడం పై పోరాటం చేస్తున్నారు. వస్త్ర వ్యాపారులు మాట్లాడుతూ బట్టలు అనేవి ప్రతి ఒక్కరికీ అవసరం. అందుకే కూడు, గూడు, గుడ్డ అని మన పెద్దలు చెప్పారు. అటువంటి వస్త్ర రంగం పై వ్యాట్ ట్యాక్స్ లు వేశారు. కేంద్రం ఐదు శాతం జియస్టీ వేసి.. మరింత భారం మోపింది. ఇప్పటికే వ్యాపారాలు తగ్గిపోయి ఇబ్బందులు పడుతున్నాం. తాజాగా కేంద్రం జియస్టీ ని ఐదు నుండి 12శాతానికి పెంచారు. జనవరి1 నుండి ఈ కొత్త విధానం అమల్లోకి వస్తుంది. కేంద్రం నిర్ణయాన్ని మా వ్యాపారులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. వినియోగదారుల పై కూడా రెట్టింపు భారం పడుతుంది. ఐదు శాతం జియస్టీ తగ్గించమంటే...12శాతం పెంచడం ఎంతవరకు సబబని అన్నారు. ఐదు లక్షల సరుకు కొనుగోలు చేస్తే.. అరవై వేలు జియస్టీ కట్టాలి. ఇలా అయితే ... వస్త్ర రంగం పూర్తి గా దెబ్బ తింటుందని అన్నారు. కేంద్రం పునరాలోచన చేసి జియస్టీ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.

## హైవే లలో దోపిడి చేసే ముఠా అరెస్టు

ఏలూరు డిసెంబర్ 15, (న్యూస్ పల్స్) ఏలూరు పరిసర ప్రాంతాల లో ప్రజలు భయపెట్టి చంపుతామని బెదిరించి వారి వద్ద నుండి నగదు, సెల్ ఫోన్ లు లాక్కుని పారిపోతున్న వారిని పోలీసులు అరెస్టు చేసారు .చిత్తజల్లు ప్రేమ్ కుమార్, సుంకర చందు బెజవాడ పవన్ కుమార్ లను అరెస్టు చేసారు. వీరితోపాటుగా నేరాలలో పాలు పంచుకున్నల ఒక జువైనల్ ను అదుపులోనికి తీసుకున్నారు. కేసులో దర్యాప్తు చేసిన ఇన్స్పెక్టర్ వరప్రసాద్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్, కానిస్టేబుల్ గొల్ల రాజు, ఇస్సాకులను జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ అభినందించి, రివార్డులు మంజూరు చేసారు.

## గ్యాస్ సిలిండర్ల లారీ ప్రమాదం






ఒంగోలు డిసెంబర్ 15, (న్యూస్ పల్స్) గ్యాస్ సిలిండర్లు రవాణా చేస్తున్న లారీ వంతెనను ఢీకొంది. దాంతో గ్యాస్ తో నిండివున్నల సిలిండర్లు చెల్లాచెదురుగా నీటిలో మునిగాయి. కనిగిరి మండలం బల్లిపల్లి సమీపంలో ఈ ఘటన జరిగింది. ఇండేన్ గ్యాస్ సిలిండర్లను తరలిస్తున్న లారీ, వంతెన రక్షణ గోడను ఢీ కొట్టింది. కనిగిరి-పామూరు ప్రధాన రహదారిపై ఘటన జరిగింది. గ్యాస్తో నిండిఉన్న సిలిండర్లు అక్కడ పడిపోవడంతో స్థానికులు భయాందోళనలలో గురయ్యారు.

# అడుసు తొక్కనేలా?..కాలు కడుగనేలా?

### దిగజారిన ఏపి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

అమరావతి డిసెంబర్ 15 రాష్ట్రం ఆర్థిక భారాన్ని దాటే స్థాయి దాటిపోయింది. ఈ ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు సహకరించండి అని పార్లమెంట్లో కేంద్రాన్ని కోరడం. మరోవైపు.. అప్పులున్నాయని తెలుసు. కానీ నవరత్నాల పేరుతో ప్రజలకు ఉచితంగా డబ్బులు పంచడం. ఇదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రస్తుత పరిస్థితి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చేయిదాటి పోయిందని కేంద్రమే ఆదుకోవాలని వైసీపీ లోక్సభా పక్ష నేత మిథున్రెడ్డి లోకసభలో పేర్కొనడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇప్పుడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని చెప్పడానికి ఈ ఎంపీ వ్యాఖ్యలే నిదర్శనం. అలాంటప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి బాగా తెలిసి కూడా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు ఉచితంగా డబ్బులు అందించడం ఎంతవరకూ సమంజసమని వైసీపీ ప్రభుత్వాన్ని మేధావులు ప్రశ్నిస్తున్నారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వాళ్లను ఆదుకోవడం ప్రభుత్వాల విధి. వివిధ పథకాల ద్వారా వాళ్లకు డబ్బులు అందించి ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. కానీ ప్రభుత్వానికే రాబడి లేనప్పుడు రోజువారీ పాలన సాగేందుకే అప్పులు చేస్తున్న పరిస్థితి ఉన్నప్పుడు ఇక ప్రజలకు ఉచితంగా డబ్బులు పంచడం ఎందుకు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ప్రజలకు ప్రభుత్వమే పెద్ద దిక్కుగా ఉండాలి. అందులో సందేహమే లేదు. కానీ ఇలా ఉచిత డబ్బు పంపిణీ కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదాయ మార్గాలను అన్వేషిస్తూ ప్రజలకు ఉద్యోగా అవకాశాలు కల్పిస్తూ వాళ్లను ఆదుకోవాలి. అలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇవ్వండి అని కేంద్రాన్ని కోరితే అందరూ హర్షిస్తారు.కానీ ప్రజలకు ఉచిత నగదు పంపిణీ కార్యక్రమాల కోసం రాష్ట్రాన్ని దివాళా తీయించి కేంద్రాన్ని ఆదుకోమంటే దానికి ఎవరూ సమ్మతించరు. ఈ విషయాన్ని వైసీపీ ఎంపీలు గుర్తుంచుకోవాలని మేధావులు సూచిస్తున్నారు. ఏపీ అప్పుల మీద అప్పులు చేస్తూనే ఉంది. కానీ అక్కడ అభివృద్ధి మాత్రం కనిపించడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.ఓ వైపు పెండింగ్ బిల్లుల కోసం ధర్నా చేస్తూ కాంట్రాక్టర్లు పనులు ఆపేశారు. మరోవైపు పీఆర్సీ తదితర డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమం చేస్తున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులు లేవని స్వయంగా వైసీపీ ప్రజాప్రతినిధులే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.పోని ఇవన్నీ పక్కనపెట్టి నవరత్నాల పేరుతో డబ్బు పంచడానికే ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది అనుకుందాం.. కానీ ఆ డబ్బులు సక్రమంగా వాడుకుంటున్నారా? అంటే అదీ లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా డబ్బులు పంచే కార్యక్రమాలకు కేంద్రాన్ని సాయం చేయమంటే అంతకంటే విడ్డూరం మరొకటి ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఏపీ పునర్విభజన చట్టంలోని అనేక హామీలను కేంద్రం నెరవేర్చలేదని పోలవరం రెవెన్యూ లోటు పెట్రో కారిడర్ వెనుకబడిన జిల్లాలకు నిధుల వంటి అనేక అంశాలు పెండింగ్లో ఉన్నాయని ఎంపీ మిథున్ రెడ్డి పార్లమెంట్లో పేర్కొన్నారు.తమ రాష్ట్రం ఆర్థిక భారాన్ని భరించే స్థాయి దాటిపోయిందని ఆయన వాపోయారు. రాష్ట్ర భవిష్యత్పై చాలా ఆందోళన చెందుతున్నామన్నారు. కానీ దానికి గల కారణాలను వైసీపీ ప్రభుత్వం విశ్లేషించుకుంటే మేలనే రాజకీయ మేధావులు చెబుతున్నారు. కేంద్రాన్ని సాయం అడిగే ముందు రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

# మీకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పండి.. పరిష్కరిస్తా!

### పార్టీ కోసం పనిచేసేవారికి ప్రతి ఒక్కరికీ ఈ సారి గుర్తింపు

### కార్యకర్తలకు చంద్రబాబు భరోసా

అమరావతి డిసెంబర్ 15 టీడీపీ అధినేత చంద్రబాబుకు ఇప్పుడు పెద్ద చిక్కే వచ్చి పడింది? "సార్ మీరు చెప్పినట్టు వింటాం.. పార్టీ కోసం పనిచేస్తాం.. మాకు టికెట్ ఇస్తారా?" అని కొందరు.. "సార్ గత ఎన్నికలకు ముందు మేం బాగానే పనిచేశాం.. అని మీరు సర్టిఫికెట్ ఇచ్చారు. కానీ ఎన్నికల్లో మాత్రం మాకు ప్రాధాన్యం ఇవ్వలేదు" అని మరికొందరు. "గత ప్రభుత్వంలోనూ మాకు ఎలాంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఇది న్యాయమేనా సార్!" అని ఇంకొందరు.. ఇలా అన్ని వైపుల నుంచి అన్ని వర్గాల నుంచి టీడీపీ అధినేతపై ప్రశ్నల వర్షం కురుస్తోంది. పార్టీ ఐ-టీడీపీ విభాగానికి నిత్యం వందల సంఖ్యలో పార్టీ నేతల నుంచి సందేశాలు వస్తున్నాయి. ఇటీవల చంద్రబాబు స్వయంగా పార్టీ కార్యకర్తలు నేతలకు ఒక సూచన చేశారు. "మీకు ఏ సమస్య ఉన్నా నాకు చెప్పండి.. పరిష్కరిస్తాను! కానీ పార్టీ కోసం పనిచేయండి. పార్టీ కోసం పనిచేసేవారికి ప్రతి ఒక్కరికీ ఈ సారి గుర్తింపు ఉంటుంది!" అని భరోసా ఇచ్చారు. ఇక ఆ తర్వాత నుంచి ఐటీడీపీ విభాగానికి తమ్ముళ్ల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. 2014 ఎన్నికలకు ముందు తాము పార్టీ కోసం.. ఎంతో కష్టపడి పనిచేశామని.. అయితే.. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. తమను పక్కన పెట్టారని.. ఒక సామాజిక వర్గానికే న్యాయం చేశారని.. పార్టీలు మారిన వారికి ప్రాధాన్యం ఇచ్చారని.. వారు ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు.అదేసమయంలో పార్టీ కోసం తాము కృషి చేస్తున్నా.. ఎవరూ తమను పట్టించుకోవడం లేదని.. కనీసం.. టికెట్ల విషయంలోనూ న్యాయం జరగడం లేదని.. వారసులకు మాత్రమే టికెట్లు ఇస్తున్నారని.. పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం తమకు ఇప్పుడు హామీ ఇస్తానంటే ఇప్పటి నుంచే పనిప్రారంభిస్తామని.. అంటున్నారట. దీంతో ఇప్పుడు ఈ విషయాలపై పార్టీ అధినేత చంద్రబాబు తలపట్టుకున్నారు. వీరిని సంతృప్తి పరిచేందుకు ఏం చేయాలనే అంశంపై ఆయన సీనియర్లతో తర్జన భర్జన పడుతున్నారు. ఎందుకంటే.. వచ్చే ఎన్నికలు అత్యంత కీలకం కావడం.. తనశపథాన్ని నెగ్గించుకోవాల్సి ఉండడంతో కార్యకర్తలు చిన్నపాటి నేతలను ఆయన తనవైపు తిప్పుకోకపోతే.. కష్టమనే ధోరణిలో చంద్రబాబు ఉన్నారు.ఈ నేపథ్యంలో చంద్రబాబు.. ఇటీవల కాలంలో అందరినీ హెచ్చరిస్తున్నారు. మరోవైపు.. పార్టీకి అనుకూలంగా పనిచేయడం లేదని.. కొందరిని సస్పెండ్ చేశారు. అయితే.. ఈ చర్యలు వికటించే ప్రమాదం ఉందని.. సస్పెండ్ అయిన వారు వ్యతిరేక ప్రచారం చేస్తున్నారని కూడా చంద్రబాబుకు ఉప్పందింది. తాము పార్టీకోసం పనిచేస్తే.. అధికారంలో ఉన్నప్పుడు.. కనీసం తమను పట్టించుకోలేదని .. ఇప్పుడు చిన్న తప్పు చేసినందుకుపార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నారని.. వారు ప్రచారం చేస్తున్నారు. దీంతో ఇటు ఉన్న నాయకులను సమర్థించడంతోపాటు.. సస్పెండ్ అయిన వారి నుంచి ఎదురయ్యే వ్యతిరేక ప్రచారాన్ని తట్టుకునేలా.. చంద్రబాబు ఏం చేయాలని ఆలోచిస్తున్నారట. మరి ఏం చేస్తారోచూడాలి.


# శివాలయంలో పంపకాల గొడవ

శ్రీకాళహస్తి డిసెంబర్ 15 శ్రీకాళహస్తీశ్వరాలయం లో అక్రమాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఆలయం లో జరిగే రాహు కేతు పూజలు నిర్వహించు కునేందుకు వచ్చే భక్తుల నుంచి అదనపు వసూళ్ళు చేస్తున్నారు. దీనికీ సంబంధించిన పంపకాల విషయమై ఇద్దరు ఉద్యోగులు బాహాబాహి కి దిగారు. భక్తుల ఏదుటే కొట్టుకుని గాయాలు పాలైన ఘటన చోటు చేసుకోంది. శ్రీకాళహస్తీశ్వరాలయం దర్శనార్థం వచ్చే భక్తులు దోష పరిహారార్దం రాహు కేతు పూజలు చేయించుకుంటారు. ఆ మేరకు రూ 500 రూపాయల టికెట్ కోనుగోలు చేసిన వారందరు ప్రత్యేక పూజ మండపం లో కుర్చోవలసి ఉంది. కాగా ఇక్కడ పనిచేసే సిబ్బంది లో కోందరు రాహు కేతు పూజ లో దక్షిణ పేడితేనే దోషం పోతుదంటు భక్తుల నుంచి పెద్ద ఏత్తున పైసా వసూళ్ళు చేస్తున్నారు. మరో వైపు మండపం లో ఏంతో విశిష్టత ఉన్నగట్టు పైన శివలింగం ప్రతిమ కు సమీపం లో భక్తులు కూర్చునే చోటు కు డిమాండ్ ఉంది. ఇదే అదనుగా కొందరు సిబ్బంది భక్తుల కు ఆయా స్థానాలు కేటాయించేందుకు అదనపు వసూళ్ళు చేస్తుంటారు. ఈ నగదు తో పాటు దక్షిణ తదితర రూపాయల్లో వచ్చిన మొత్తం పంపకాలు చేసుకునే విషయమై ఆదివారం రాహు కాల సమయం అనంతరం ఓ అర్చకుడు, ఒక ఉద్యోగి 500 రూపాయలకోసం గొడవ పడ్డారు. ఈ క్రమం లో ఇరువురు బాహాబాహి కి దిగడం తో గాయాలు పాలయ్యరని సమాచారం. అక్రమ వసూళ్ల కు సంబందించి వ్యవహారం కావడం తో గొడవ బయట కు పొక్కకుండా ఆలయ ఉద్యోగులు ఇద్దరికీ సర్ది చెప్పినట్టు తెలుస్తోంది . విషయం తెలుసుకున్న ఆలయ ఈ.ఓ పేద్ది రాజు ఇద్దరినీ పిలిపించి ఇలా చెయ్యటం సరికాదని వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఒకే కాన్పులో మూడు దూడలు

విశాఖపట్టణం, డిసెంబర్ 15, (న్యూస్ పల్స)ఆవుకు లో ఎన్ని దూడలు జన్మిస్తాయి..? ఒకటే కదా.. ఇందులో వింతేముంది అనుకుంటున్నారు కదా..? కానీ విశాఖ జిల్లాలో మాత్రం ఆ గోమాతకు మూడు దూడలు జన్మించ్చాయి. దూడలు జన్మించడం సహజమే అయినా.. ఒకే కాన్పు లో మూడు దూడలు జన్మించడంతో అంతా ఆశ్చర్య పోతున్నారు. ఇలా ఒకే ఒకేసారి మూడు దూడలు జన్మించాయని తెలియడంతో ఈ న్యూ బార్న్ కౌ బేబీలను చూసేందుకు జనం క్యూ కడుతున్నారు. కొందరైతే త్రిమూర్తులే గోమాతకు పుట్టారంటూ పూజలు చేయడం ప్రారంభించారు. విశాఖ జిల్లా పాయకరావు పేట మండలం శ్రీరాంపురం గ్రామంలో దాడిశెట్టి శివ అప్పారావు అనే రైతు గోవులను పెంచుకుంటున్నాడు.అయితే.. ఓ ఆవు ఒకే కాన్పులో 3 ఆవు దూడలకు జన్మనిచ్చింది. చాలా అరుదుగా ఒకే కాన్పులో మూడు దూడలు జననం ఈ ప్రాంత వాసులు అందరూ వాటిని చూసేందుకు క్యూకట్టారు. ఈ గోమాతకు త్రిమూర్తులు పుట్టారని నమస్కరిస్తూ పూజలు చేస్తున్నారు.జన ప్రవాహం పెరగడంతో కొంత సమయం వరకు ఓపిగ్గా ఎదురుచూసిన యజమాని.. పొలంలోని గోవును తీసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు. స్థానికులకు వింతగా అనిపించినా.. ఇది జన్యుపరంగా వచ్చే మార్పులని అభిప్రాయపడుతున్నారు వెటర్నరీ వైద్యులు.

# ఖగోళ చరిత్రలో కొత్త అధ్యాయం.. సూర్యుడిని తాకిన అంతరిక్షనౌక




న్యూ ఢిల్లీ ఖగోళ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. చరిత్రలో తొలిసారి ఓ అంతరిక్షనౌక సూర్యుడిని తాకింది. నాసాకు చెందిన పార్కర్ సోలార్ ప్రోబ్.. సూర్యుడి ఉపరితల వాతావరణంలోకి ప్రవేశించింది. కరోనాగా పిలువబడే ఆ వాతావరణంలో పార్కర్ అంతరిక్ష నౌక అక్కడి శ్యాంపిల్లను సేకరించింది. సూర్యుడి బాహ్య వాతావరణంలో ఉన్న అయస్కాంత శక్తిని కూడా అది అధ్యయనం చేసింది. సౌర శాస్త్రంలో ఇదో మైలురాయి అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. చంద్రుడిపై ల్యాండ్ కావడం వల్ల ఆ గ్రహాన్ని ఎలా అధ్యయనం చేయగలిగామో.. ఇప్పుడు సూర్యుడి చెంతకు వెళ్లడం వల్ల కూడా ఆ నక్షత్రాన్ని అర్థం చేసుకునే వీలు అవుతుందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. పార్కర్ సోలార్ ప్రోబ్ మెషీన్ సూర్యుడిని తాకడం ఓ అసాధారణ ఘటన అని మిషన్ డైరక్టర్ థామస్ జుర్బుచెన్ తెలిపారు.సూర్యుడి నుంచి వెలుబడే సౌర తరంగాలపై పార్కర్ ప్రోబ్ మరింత లోతుగా అధ్యయనం చేయనున్నది. సూర్యుడి ఉపరితలం కరోనాలో భ్రమిస్తున్న పార్కర్ ప్రోబ్ వల్ల మునుముందు మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉందని ప్రాజెక్టు సైంటిస్టు నౌరు రౌఫీ తెలిపారు. పార్కర్ సోలార్ ప్రోబ్ను 2018లో లాంచ్ చేశారు. సూర్యుడి రహస్యాలను స్టడీ చేయాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు.

# లంబసింగిలో మంచు అందాలు



విశాఖపట్నం డిసెంబర్ 15, (న్యూస్ పల్స్) ఆంధ్రా కశ్మీర్ లంబసింగి చలితో గజగజా వణుకుతోంది. కొమ్మ కొమ్మకూ పూలన్నట్లు...ఎటుచూసినా మంచు బిందువులే రాలుతూంటా యి.అక్కడ పిల్లగాలులతో సయ్యాటలాడుతూ తెల్లటి మబ్బులు నేలను తాకుతూ జారిపోతూంటాయి. తెల్లటి చామంతుల్లా మెరిసి.. విరిసిన కాఫీ పూల పరిమళాలు పలకరిస్తూంటాయి... ఎతైన కనుమల మధ్య, చుట్టూ పరుచుకున్న లోయల మధ్య ఒంటరిగా ఉండే ఆ సీమలో అడుగుపెడితే.. లేలేత ఎరుపుతో నవనవలాడే యాపిల్ కాయలతో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తోటలు కన్పిస్తాయి. స్వర్గానికి నిచ్చెనలు ఇక్కడినుంచే వేయొచ్చన్న భావన మనసును తాకుతుంది. ఇదంతా చూస్తే మీకు అందాల కశ్మీరం కళ్లముందు కదలా డుతుంది. కానీ ఇది కశ్మీర్ కాదు... అక్కడున్న అందాలతో మైమరిపిస్తున్న లంబసింగి సొబగులు ఇవి. సహజం గానే చింతపల్లి కంటే లంబసింగిలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీ లు తక్కువగా నమోదు అవు తోంది.క నిష్ట ఉష్ణోగ్రత లు భారీగా తగ్గడం కారణంగా చలి తీవ్రత పెరిగిపోయింది. అలాగే మంచు కూడా దట్టంగా కురుస్తోంది. తాజా వాతావరణ పరిస్థితులు స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. ఇదిలావుంటే ఈ ప్రాంతాల సందర్శ నకు అనుకూలమైన సమయం కావడంతో పర్యటకులు భారీగా తరలివస్తు న్నారు.లంబసింగికి మూడు కిలోమీటర్ల దూరంలో నున్న చెరువుల వెనం లోనూ వాతావరణం మైమరిపిస్తుంది. ఇక్కడ మంచు అందాలు ఆకట్టుకుం టున్నాయి.తాజంగి జలాశయం వద్ద కూడా పర్యటకులు బారులు తీరుతు న్నారు.ఈ ఏడాది చివరి రోజు డిశెంబరు 31 రాత్రి ఎక్కడ జరుపు కోవాలని ఆలోచించే వారికి ప్రస్తుతం మారిన వాతావరణం వల్ల లంబసింగి లో అనుకూల వాతావణం అందుబా టులో ఉంది. ఇక ఆలస్యం ఎందుకు లంబసింగి సందర్శనకు అనువైన ప్రణాళికను రూపొందించి బయల్దేర డమే ఆలస్యం.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి..కలెక్రట్ నివాళులు

ఒంగోలు డిసెంబర్ 15, (న్యూస్ పల్స్) పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలితంగానే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ప్రకాశంజిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అమరజీవిపొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు సి.వి.ఎన్.రీడింగ్ రూమ్ సెంటర్ లో ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్లు జె.వి.మురళి, కృష్ణవేణి, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, వివిధ సంఘాల నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రసాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రాభివృద్ధికి మనందరం కృషి చేయాలన్నారు.

## పశ్చిమ గోదావరి జిల్లాలో ఘోర ప్రమాదం.. 9మంది మృతి

విజయవాడ డిసెంబర్ 15 ఉత్తరాంధ్రలోని అరకులో చోటుచేసుకున్న బస్సు ప్రమాదాన్ని మరిచిపోకముందే తాజాగా మరో ఉపద్రవం చోటుచేసుకుంది. ఈసారి బస్సుప్రమాదంలో 9మంది మృతి చెందారు. ఈ ఘోర దుర్ఘటన విషాదం నింపింది.పశ్చిమ గోదావరి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జంగారెడ్డిగూడెం మండలం జల్లేరువాగులో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బ్రిడ్జి రెయిలింగ్ ను ఢీకొని జల్లేరువాగులో బోల్తాపడింది. ప్రమాదంలో డ్రైవర్ తో సహా 9మంది ప్రయాణికులు మృతిచెందారు. ప్రమాద సమయంలో బస్సులో 47 మంది ఉన్నట్లు తెలుస్తోంది.అశ్వరావుపేట నుంచి జంగారెడ్డిగూడెం వైపు ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని జంగారెడ్డి గూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వాగు నుంచి బస్సును వెలికి తీసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. బస్సు బయటకు వస్తే గాని మొత్తం మృతుల సంఖ్య ప్రకటించలేమని అధికారులు తెలిపారు.

## గోదావరి నది జలాలను కాలుష్యం నుంచి పరిరక్షించాలి

### సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ కమాండెంట్ సతీష్ కుమార్

రాజమహేంద్రవరం డిసెంబర్ 15 గోదావరి నది జలాలను కాలుష్యం కోరల నుంచి పరిరక్షించాలని సీఆర్పీఎఫ్ 42 బెటాలియన్ కమాండెంట్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పుష్కరఘాట్ పరిసర ప్రాంతాల్లో స్వేచ్ఛ భారత్ నిర్వహించారు. ఘాట్ ను శుభ్రం చేశారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛతా పక్వాడా డిసెంబర్ 01వ తేదీ నుండి డిసెంబర్ 15 వరకు పక్షం రోజుల స్వేచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ యూనిట్ , క్యాంపు ప్రదేశంతో పాటు చుట్టుపక్కల పరిశుభ్రతలో సీఆర్పీఎఫ్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సీఆర్పీఎఫ్ డైరెక్టరేట్ జనరల్ ( న్యూఢిల్లీ ) ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా బుధవారంపక్షోత్సవాలలో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమం ముగింపు సందర్భంగా సిఆర్పిఎఫ్ రాజమహేంద్రవరం శాఖ గోదావరి పుష్కర్ ఘాట్లో కమాండెంట్ సతీష్ కుమార్, బిఎన్ నేతృత్వంలో స్వచ్ఛతా అభియాన్ ను నిర్వహించారు. నగర ప్రజల్లో స్వేచ్ఛ భారత్ పై చైతన్యం తీసుకురావడానికి పుష్కరఘాట్ పరిసర ప్రాంతాల్లో ఘాట్ లు శుభ్రం చేశారు.

### మళ్లీ మొదలైన సీబీఐ విచారణ.. హాజరైన భరత్కుమార్ యాదవ్

కడప మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ దాదాపు నెలన్నర తర్వాత మళ్లీ మొదలైంది. కడపలోని కేంద్ర కారాగారం అతిథి గృహంలో సీబీఐ అధికారులు విచారణ చేపట్టారు. విచారణకు పులివెందులకు చెందిన సునీల్ యాదవ్ బంధువు భరత్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. వివేకా అల్లుడు రాజశేఖర్రెడ్డిపై భరత్కుమార్ ఆరోపణలు చేశారు. ఇతడిని సీబీఐ గతంలో చాలా సార్లు ప్రశ్నించినప్పటికీ తాజాగా మరోసారి ప్రశ్నిస్తుండటం గమనార్హం. వివేకా అల్లుడు రాజశేఖర్రెడ్డి.. వివేకా హత్యకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ గత నెల 21న భరత్కుమార్ సీబీఐ డైరెక్టర్కు లేఖ రాశారు.

# తిక్కారెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లినట్లుంది

కౌతాళం డిసెంబర్ 15,( విభారె) మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జి తిక్క రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు అల్లినట్లుఉన్నదని గ్రామంలో ప్రజల కోసం గౌరవ సభ లో చేస్తున్న తిక్క రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని, పేరుకే గౌరవ సభ అని అక్కడ జరిగేది కౌరవ సబా ల ఉందని కో ఆప్షన్ మెంబర్ మాబు సాహెబ్ ఎద్దేవా చేశారు. బుధవారం పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి గురించి మాట్లాడే తిక్క రెడ్డి గత ప్రభుత్వ హాయంలో ఇన్చార్జిగా పెత్తనం చెలాయించి అప్పుడు అభివృద్ధి పరచకుండా ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో జన్మభూమి, నీరు మీరు, రైతులకు ట్రాక్టర్ల పంపిణి, ప్రభుత్వ గృహాలు, ఫారం ఫండ్స్, ఇలా అన్ని కార్యక్రమంలో అవినీతిని పెంచి ప్రోత్సహించి తమ్ముడు పి. శ్రీనివాస్ రెడ్డి ద్వారా అవినీతి సొమ్మును దోచుకుని దాచుకోవడానికి పరిమితమై నియోజకవర్గ ఇన్చార్జిగా అప్పుడు అభివృద్ధి పరచకుండా నిర్లక్ష్యం చేసిన వ్యక్తి మంగళవారం నియోజకవర్గంలో గౌరవ సభలతో ప్రజలను నమ్మించాలని ప్రయత్నిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజలు అన్ని గమనిస్తున్నారని నువ్వు అంతలా అవినీతిని ప్రోత్సహించి నావు

### మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ బి. మాబు సాహెబ్

కాబట్టే నిన్ను రెండుసార్లు ప్రజలు తిరస్కరించడం జరిగిందని ప్రజా స్వామ్య దేశంలో ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలుపు పర్వాలేదని అలా కాకుండా పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టి బాల నాగి రెడ్డి ని ఫ్యక్షన్ ప్రోత్సహిస్తారూ అని ముద్ర వేసి ఎమ్మెల్యే అవ్వాలనుకుంటే కుదరదని మన ఎమ్మెల్యే ఫ్యాక్షన్ వద్దు నియోజకవర్గం సస్యశ్యామలంగా

ఉండాలని ముందుకు పోతున్నారని నియోజకవర్గంలో పర్యటించి ఎమ్మెల్యే నిధులు ఇవ్వకపోయినా తన సొంత నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇకనైనా రాబోయే 2024 జరగబోయే ఎన్నికల్లో కూడా మన ఎమ్మెల్యే శ్రీ వై.బాలనాగిరెడ్డి చేతిలో పరాజయం పొందడానికి సిద్ధంగా ఉండాలని నీవు ఎన్ని కుట్రలు కుతంత్రాలు కుయుక్తులు పన్నినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రజల ఆశీర్వాద బలంతో నాలుగోసారి బాలనాగి రెడ్డి ని మంత్రాలయం నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీకి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని అనందం వ్యక్తం చేశారు.

# సంక్షేమ హాస్టల్స్ ను బలోపేతం చేయాలి

### ఏఐఎస్ఎఫ్

ఎమ్మిగనూరు డిసెంబర్ 15,( విభారె) పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లను బలోపేతం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు గౌడ్, సహాయ కార్యదర్శి విజేంద్ర లు మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని,సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ ,కుక్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని, మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న ట్రంకు పెట్టెలు,ప్లేట్ లు,బెడ్షీసిట్ లు,గ్లాసులు,నోట్ బుక్ లు సక్రమంగా ఇవ్వాలని, వార్డెన్లు స్థానికంగా ఉండే విధంగా చూడాలని, ఎక్కువ మంది విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని హాస్టల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం పై వత్తిడి తీసుకొని రావడానికి ఉద్యమాల బాట పట్టాలని

విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆవిధంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని అధికారులను కోరారు. విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప ప్రభుత్వాన్ని , అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వాలపై వత్తిడి తేవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రదీప్, సహాయ కార్యదర్శి మల్లిఖార్జున, నాయకులు నభి,వెంకటేష్, వీరేంద్ర, అశోక్,మల్లి,రఘు,రవి,షైక్ షావలి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా డీ నాసిర్ ఖాన్, జిల్లా కార్యదర్శి గా కే గంగాధర్ నియామకం..


కడప డిసెంబర్ 15 కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా డి నాసిర్ ఖాన్ ను, జిల్లా కార్యదర్శిగా కే గంగాధర్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మరియు మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నాసిర్ ఖాన్ మరియు గంగాధర్ లు మాట్లాడుతూ, మా మీద నమ్మకం ఉంచి మాకు జిల్లా పదవులు ఇచ్చినందుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ గారికి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు గారికి, మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు అక్రమ్, ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా, రాష్ట్ర నాయకులు చీకటి చార్లెస్, మల్లెం విజయ భాస్కర్, జోడు నాగరాజు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, నగర మైనార్టీ అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసులు, హజరత్ అయ్యా, కృష్ణమూర్తి , సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# కడచూపు కోసం ఎదురుచూపు

ఊరు మునిగిపోవడమంటే... ఒక మనిషి, ఒక సమాజం, ఒక సంస్కృతి ముగిసిపోవడం. మనుషులు ఊరొదిలి చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లాచెదురైపోవడం. ఆ నిర్వాసిత విషాదం జీవితాంతం ప్రవాసమై వెంటాడుతుంది. అట్లా ప్రవాసులవుతున్న తెలంగాణ బిడ్డలెందరో. కుటుంబ బంగారు భవిష్యత్ కలగని... చివరకు కన్న తల్లికి, కట్టుకున్న భార్యకు, కడుపున పుట్టిన పిల్లలకు పుట్టెడు శోకాన్ని మిగిల్చి వెళ్లిపోతున్నవాళ్లనేకం. అలా భర్త ప్రాణం పోగొట్టుకుని.. కడచూపుకోసం కన్నీరు పెడుతున్న ఓ మహిళ కథ ఇది. నెలరోజులుగా వేల మైళ్ల అవతల, చల్లటి పెట్టెలో అతడి మృతదేహం... ఇక్కడ భర్తను పోగొట్టున్న భార్య.. కొడుకును పోగొట్టుకున్న తల్లి... తండ్రిని పోగొట్టుకున్న రెండు పసిప్రాణాలు... కళ్లనిండా నీళ్లతో క్షణమొక యుగంగా గడుపుతున్న తీరు. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం మారంపల్లి గ్రామం. 35 ఏండ్ల కిందట ఆ కుటుంబం వలస వచ్చిందక్కడికి. అంతకుముందు కొన్నాళ్లు బొంబాయిలో ఉన్నారు. దానికంటే ముందు.. మగ్గిడి గ్రామం వాళ్లది. చేనేత కుటుంబం. కానీ... నేత ఎప్పుడో ఆ కుటుంబానికి దూరమయ్యింది. శ్రీరాంసాగర్ (పోచంపాడ్) ప్రాజెక్ట్ వచ్చింది. ఆ ప్రాజెక్టులో కుటుంబం నిర్వాసితమైంది. ధర్మపురి దగ్గర పునరావాస గ్రామం 'మగ్గిడి' ఏర్పాటయ్యింది. పునరావాసం.. ప్రవాసమే అయ్యింది. పిల్లలను తీసుకుని భర్త, భార్యా ఇద్దరూ కలిసి బొంబాయి పయనమయ్యారు. కానీ ఎన్నటికైనా వలస బతుకులు వలసబతుకులే. అందుకే మళ్లీ పుట్టిన నేలను వెతుక్కుంటూ వచ్చి చివరకు మారంపల్లిలో స్థిరపడింది కుటుంబం. సొంత ఇల్లు లేదు. గుంటెడు జాగ లేదు. కిరాయి బతుకులు. అలాంటి పరిస్థితుల్లో ఒటి బాధ్యతను తలకెత్తుకున్నాడు రెండో కొడుకు రమేష్. 20 ఏండ్ల కిందటనే... కుటుంబం కోసం దుబారు పయనమయ్యాడు. డ్రైవర్గా ఉద్యోగం. అప్పుడో ఇప్పుడో ఆయన పంపే పైసలు, ఇంటిదగ్గర ఉన్నవాళ్లు చేసే కూలీ.. ఆడ పిల్లల పెండ్లిళ్లు చేశారు. రెండు అర్రల మందం జాగ కొనుక్కున్నరు. రేకులేసుకున్నరు. ఎవ్వరికీ చదువులు సరిగ్గా లేవు. అందుకే చిన్న తమ్ముడైన రాజేశ్వర్ను చదివించాలని ఆయనకు కష్టం తెలియనివ్వలేదు. కానీ... ఐటీఐ అయిపోయిన తరువాత డిగ్రీ చదవడానికి కష్టమై... చివరకు రాజేశ్వర్ సైతం అన్నతోనే పయనమయ్యాడు. రమేష్కు ముల్లంగికి చెందిన లావణ్యతో పెండ్లయ్యింది. తరువాత అన్నదమ్ములిద్దరూ దుబారులో ఎనిమిదేండ్లు ఉన్నారు. వచ్చిన తరువాత... ఉన్న ఇల్లును తల్లికిచ్చి అన్నదమ్ములిద్దరికీ కలిసి.. ఇల్లు జాగ కొనుక్కున్నరు. తరువాత ఒక్కడే సౌదీలోని రియాద్కు పొయ్యిండు రమేష్. రెండేండ్లకోసారి రెండుసార్లు వచ్చిండు. ఏడాదిన్నర కిందట మళ్లీ పొయ్యిండు. ఈ సమయంలోనే ఒక సేట్ దగ్గరి నుంచి మరోసేట్ దగ్గరికి బదిలీ అయ్యిండు. రెండేండ్లకోసారి రెండు నెలలు.. రమేష్, లావణ్యకు ఇద్దరు ఆడపిల్లలు. శివాణి, పావని. వచ్చినప్పుడల్లా రెండు నెలలు ఉండిపోవడమే తప్పించి... దగ్గరుండి పిల్లల ముద్దు ముచ్చట చూసిందెన్నడూ లేదు. పిల్లలూ అంతే.. తండ్రి ప్రేమను ఆస్వాదించింది లేదు. వాళ్ల భవిష్యత్ బాగుండాలంటే... తను సొంత గడ్డ మీద ఉండాలనుకున్నడు. అందుకే ఇంకో ఆరు నెలలుండి వీసా అయిపోగానే... ఇండియాకు వచ్చేద్దామనుకున్నాడు రమేష్. అనుకున్నది అనుకున్నట్టుగా జరగలేదు. ఇంట్లో డ్రైవర్ ఉద్యోగం అంటే... 24 గంటల డ్యూటీ లెక్క. ఫిబ్రవరి 13న రాత్రి తొమ్మిదిగంటలప్పుడు ఫోన్ వచ్చింది. 'మేడమ్ రమ్మంటున్నరు' అని రూమ్మేట్స్తో చెప్పిన రమేష్... బయటికి వచ్చిండు. తరువాత ఏం జరిగిందో తెలియదు. చివరకు రోడ్డు ప్రమాదంలో గాయపడి.. ఆస్పత్రిలోచేరిండు. రెండు నెలల నరకయాతన తరువాత... ఏప్రిల్ 19న చనిపోయిండు. నెల రోజులు దాటిపోయింది. ఇప్పటివరకూ రమేష్ డెడ్బాడీ ఇండియాకు రాలేదు. చివరి రోజుల్లో దగ్గరలేక.. ప్రాణం పోయిన మనిషిని అక్కడ ఉంచుకుని ఇక్కడ నరకయాతన పడుతున్నది కుటుంబం. రమేష్ మృతదేహాన్ని త్వరగా స్వగ్రామానికి తెప్పించాలని కోరుతూ కుటుంబ సభ్యులు మే 23న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించారు. ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ఎన్నారై విభాగాలను ప్రతివాదులుగా చేరుస్తూ మానవ హక్కుల కమిషన్లో పిటిషన్ దాఖలు చేశారు. బాధితుల వేదన వర్ణనాతీతం.. ఉపాధి లేక వలసలు పోతున్న మన ప్రజలను చూసి కన్నీళ్లు పెట్టుకున్నాం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాలుగా మన రాష్ట్రానికి సాధించుకున్నాం. కానీ ప్రవాస భారతీయుల సమస్యలపై, ప్రత్యేకించి గల్ఫ్ దేశాల్లో వలస కార్మికులపై దృష్టి సారించు కోలేకపోయాం. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 5లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆ కుటుంబాలు, కార్మికులకోసం పనిచేస్తున్న హక్కుల సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కానీ.. అందులో ముందడుగు లేదు. ఈ అయిదేండ్ల కాలంలో... గల్ఫ్ దేశాలలో తెలంగాణ ప్రవాసులు వెయ్యిమందికి పైగా చనిపోయారు. వివిధ కేసుల్లో చిక్కుకుని జైళ్లలో మగ్గుతున్నవారు ఎంతో మంది. ఆ బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతం. అప్పుడు శ్రీరాంసాగర్... ఇప్పుడు మల్లన్నసాగర్. ముంపు, నిర్వాసితం... పునరావృతమవుతూనే ఉన్నాయి.


ఊరు మునిగింది. అది అంతర్గత వలసకు కారణమయ్యింది. తరువాత అంతర్జాతీయ వలస అయ్యింది. ఆ ప్రాజెక్టు ద్వారా నీరందుకున్న రైతులు బాగుపడ్డారు. భూముల ధరలు పదిరెట్లు పెరిగిపోయాయి. ముంపు నిర్వాసితులు మాత్రం భిక్షగాళ్లకంటే దీనంగా మారారు. ఈ ముఖచిత్రం మారాలి. సౌదీ విశాలమైన దేశం. భారతీయ జనాభా కూడా ఎక్కువ. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కూడా భిన్నంగా ఉంటాయి. దాంతో... ఏ ప్రాసెస్ అయినా సౌదీలో కొంచెం ఆలస్యం. దాంతో శవాలను పంపించడంలో చాలా జాప్యం అవుతున్నది. రమేష్ యాక్సిడెంట్ కేసు కూడా నమోదు చేశారు. ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. దానికి చాలా సమయం పడుతుంది. కానీ డెడ్బాడీ ఇక్కడికి పంపించేందుకు ప్రాసెస్ చేయడానికి, ఇన్వెస్టిగే షన్కు సంబంధం లేదు. ఎంబసీని అడిగితే... 'వర్క్లోడ్ ఉన్నది. చూస్తున్నం... చేస్తున్నం' అంటున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే... సత్వరం రమేష్ డెడ్బాడీ వచ్చే అవకాశం ఉంది. ఆ కుటుంబ బాధ కొంతైనా తగ్గుతుంది. గల్ఫ్ దేశాలలో మరణించిన మనవారి శవాలను తెప్పించడానికి భారత ప్రభుత్వం ఆయా దేశాలలోని ఇండియన్ ఎంబసీలలో ప్రత్యేక విభా గాలు లేవు. తగినంత సిబ్బంది లేదు. సిబ్బందిని నియమించాలి. "మాది ముల్లంగి. నాన్న లేదు.

# పుష్ప ఐటెం సాంగ్ ఖరీదు రూ.5 కోట్లు!!




అల్లు అర్జున్.. సుకుమార్ ల కాంబోలో రూపొందిన పుష్ప సినిమా విడుదల తేదీ దగ్గర పడింది. ఈనెల 17న విడుదల కాబోతున్న ఈ సినిమాలోని ఐటెం సాంగ్ గురించి ప్రస్తుతం చర్చ జరుగుతోంది. సమంత ఈ సినిమాలో ఊ అంటావా.. ఉఊ అంటావా మావా అంటూ రచ్చ చేసింది. పాట విడుదల అయినప్పటి నుండి సోషల్ మీడియాలో చర్చ జరుగుతూనే ఉంది. అదుగో ఇదుగో అన్నట్లుగా పాట పై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొదట ఈ సినిమా పాటను కొందరు విమర్శించారు. ఇలాంటి పాట ఏంటీ అంటూ విమర్శించిన వారే ఇప్పుడు పదే పదే పాట వింటూ విజువల్స్ ను ఎంజాయ్ చేస్తున్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. సినిమా భారీ బడ్జెట్ తో రూపొందిన విషయం తెల్సిందే. సినిమాకు తగ్గట్లుగానే ఈ ఐటెం సాంగ్ కూడా ఉంటుందని.. భారీ విజువల్ వండర్ అన్నట్లుగా పాటను చిత్రీకరించారు. మీడియా వర్గాల వారి ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ఒక్క పాట కోసం మేకర్స్ దాదాపుగా 5 కోట్లు ఖర్చు చేశారని తెలుస్తోంది. సమంతకు కోటికి పైగా పారితోషికంను కట్టబెట్టారట. ఇంకా క్లీయర్ గా చెప్పాలంటే 1.2 కోట్ల రూపాయలను సమంతకు ఇచ్చారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆ విషయంలో నిజం ఎంత అనేది తెలియాల్సి ఉంది. కేవలం వారం రోజుల్లోనే ఈ పాటను పూర్తి చేశారు. అయినా అంత ఇచ్చి ఉంటారా అంటే ఖచ్చితంగా ఇచ్చి ఉంటారు.. ఎందుకంటే సమంత వంటి స్టార్ హీరోయిన్ ఐటెం సాంగ్ చేయడం వల్లే ప్రస్తుతం పుష్పకు ఇంత బజ్ క్రియేట్ అయ్యింది అనడంలో సందేహం లేదు. సమంత పారితోషికం మాత్రమే కాకుండా పాట కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన సెట్టింగ్ కూడా చాలా భారీగా కనిపిస్తుందని అంటున్నారు. ఇక పాట కోసం డాన్సర్స్.. జూనియర్ ఆర్టిస్టులు ఇతర స్టాఫ్ సాంకేతిక నిపుణులు ఇతర స్టాఫ్ ఇంకా బన్నీ డేట్ల ఖరీదు అంతా కలిస్తే పాట ఖరీదు 5 కోట్ల రూపాయలు అయ్యి ఉంటుందని విశ్లేషకుల అంచనా. ఒక్క ఐటెం సాంగ్ కు ఇంత ఖర్చు పెట్టడం సబబేనా అంటే ఖచ్చితంగా బన్నీ నటించిన పుష్ప వంటి మాస్ సినిమాకు సబబే అన్నట్లుగా విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. చేసిన ఖర్చును మించి ప్రేక్షకులు మాస్ సాంగ్ తో ఖచ్చితంగా ఎంటర్ టైన్ అవుతారు అంటూ యూనిట్ సభ్యులు కూడా ఆఫ్ ది రికార్డు చెబుతున్నారు. సినిమా లో ఐటెం సాంగ్ కోసం సమంత తాము అడిగినట్లుగా చేసిందని.. ఆమె ఐటెం సాంగ్ ను చేసేందుకు ఎలాంటి పరిమితులు కండీషన్స్ ను పెట్టలేదని బన్నీ పుష్ప ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చెప్పుకొచ్చాడు. కనుక ఆ మాత్రం పారితోషికం ఆమెకు ఇవ్వడం సబబే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆ నిర్మాత ఇచ్చిన పార్టీకి హాజరైన వారంత వణికి పోతున్నారు!



బాలీవుడ్ కు చెందిన పలువురు ప్రముఖులు కరోనా బారిన పడుతున్నారు. ఇటీవలే స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ కరోనా బారిన పడ్డట్లుగా వార్తలు వచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లుగా స్వయంగా ఆమెనే ఒప్పుకుంది. తాను కరోనా బారిన పడ్డట్లుగా చెప్పుకొచ్చిన కరీనా కపూర్ ఖాన్ తన కుటుంబ సభ్యుల విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మీడియా వర్గాల్లో వినిపిస్తున్న గుసగుసల ప్రకారం ఆమె ఇంట్లో మరో ఇద్దరు ముగ్గురు కూడా కరోనా బారిన పడ్డారట. ఇంకా మరి కొందరు కూడా బాలీవుడ్ కు చెందిన వారు కరోనా బారిన పడ్డారు. చాలా మంది వారికి కరోనా అనే విషయాన్ని బయటకు చెప్పడం లేదు. చాలా తక్కువగా లక్షణాలు ఉన్న వారు అసలు ఏమీ తెలియనట్లుగానే ఉంటున్నారు. బాలీవుడ్ లో ఒక్కసారిగా కరోనా కేసులు పెరగడంతో ముంబయి మున్సిపల్ కార్పోరేషన్ మరియు ఆరోగ్య శాఖ వారు రంగంలోకి దిగారు. వారు ఒమిక్రాన్ వేరియంట్ ను గుర్తించే పనిలో ఉన్నారు. బాలీవుడ్ కు చెందిన వారు వరుసగా కరోనా బారిన పడుతున్న నేపథ్యంలో ఎవరికైనా ఒమిక్రాన్ వేరియంట్ ఉందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో వారికి తెలిసిన విషయం ఏంటీ అంటే కొన్ని రోజుల ముందు బాలీవుడ్ కు చెందిన స్టార్ నిర్మాత కరణ్ జోహార్ పార్టీ ఇచ్చాడు. ఆ పార్టీ లో బాలీవుడ్ కు చెందిన వారు చాలా మంది పాల్గొన్నారు. ఆ సమయంలోనే ఈ వైరస్ ఎటాక్ అయ్యి ఉంటుందని వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కరోనా నిబంధనలు అమలులో ఉన్న సమయంలో పార్టీలు జరగడం విమర్శలకు దారి తీసింది. పార్టీ ఇచ్చిన నిర్మాతను ఇప్పటికే ప్రశ్నించడంతో పాటు ఆయనపై కేసు నమోదు చేసినట్లుగా సమాచారం అందుతోంది. మరో వైపు పార్టీ ఇచ్చిన ఇంటిని కూడా ముంబయి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు సీజన్ చేశారట. ప్రస్తుతం బాలీవుడ్ లోని పలువురు ప్రముఖులను అధికారులు పరీక్షిస్తున్నారు. పార్టీకి హాజరు అయిన వారిని మరియు వారి కుటుంబ సభ్యులను పూర్తిగా ఇంటికే పరిమితం అవ్వాలని సూచించారు. పార్టీకి హాజరు అయిన వారి ద్వారా ఇండస్ట్రీలో చాలా మందికి ఈ వైరస్ సోకి ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతు థర్డ్ వేవ్ భయపెడుతున్న సమయంలో బాలీవుడ్ వర్గాల వారి పార్టీలు చేసుకోవడం ఏంటీ అంటూ కొందరు విమర్శిస్తున్నారు. మొత్తానికి కరణ్ జోహార్ పార్టీకి హాజరు అయిన వారు.. ఆ హాజరు అయిన వారిని కలిసిన వారు కరోనాతో వణికి పోతున్నారు. వారు రెండు వారాల వరకు పూర్తిగా ముంబయి మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో ఉండాల్సిందేనట. రాబోయే రెండు వారాల్లో ఎలాంటి వార్తలు వినాల్సి వస్తుందో అనే ఆందోళన ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది.

# సూపర్ హిట్ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ అప్డేట్ వచ్చేసింది

ఈమద్య కాలంలో థియేటర్ లో విడుదల అయిన సినిమాలు కేవలం నాలుగు అయిదు వారాల్లోనే ఓటీటీ ద్వారా స్ట్రీమింగ్ అవుతున్నాయి. కొన్ని ఫ్లాప్ సినిమాలు మరీ మూడు వారాల్లో కూడా స్ట్రీమింగ్ కు రెడీ అవుతున్నాయి. కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఖచ్చితంగా రెండు నెలల తర్వాతే ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలు పక్కన పెట్టేస్తున్నారు. థియేటర్ల ద్వారా మునుపటి రేంజ్ లో వసూళ్లు రావడం లేదు. కనుక తప్పని సరి పరిస్థితుల్లో థియేటర్ లో విడుదల అయిన ఎంత పెద్ద సినిమా అయినా.. ఎంత పెద్ద హిట్ సినిమా అయినా కూడా నెల రోజుల్లోనే ఓటీటీ లో స్ట్రీమింగ్ అవ్వాల్సిందే. ఆ వెంటనే కొన్ని



రోజులకు శాటిలైట్ ద్వారా టెలికాస్ట్ అవ్వాల్సిందే. ఇప్పుడు సూపర్ హిట్ మలయాళ మూవీ కురుప్ స్ట్రీమింగ్ కు ఓటీటీ సిద్దం అయ్యింది. దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటించిన కురుప్ సినిమా మలయాళంలోనే కాకుండా అన్ని చోట్ల కూడా మంచి వసూళు రాబట్టింది. మహానటి సినిమా తో దుల్కర్ కు తెలుగు లో మంచి క్రేజ్ దక్కింది. అందుకే తెలుగు లో ఈ సినిమా ను బాగానే జనాలు ఆధరించారు.. భారీ వసూళ్లు నమోదు అయ్యాయి అనేది టాక్. బాక్సాఫీస్ వర్గాలు మరియు చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్న దాని ప్రకారం ఈ సినిమా 100 కోట్ల వసూళ్లు నమోదు చేసింది అంటున్నారు. అంతటి భారీ విజయాన్నిసొంతం చేసుకున్న కురుప్ ను నెట్ ఫ్లిక్స్ వారు స్ట్రీమింగ్ చేయబోతున్నారు. నవంబర్ 12వ తారీకున విడుదల అయిన కురుప్ సినిమాను అయిదు వారాల తర్వాత స్ట్రీమింగ్ కు సిద్దం చేస్తున్నారు. డిసెంబర్ 17వ తారీకు నుండి నెట్ ఫ్లిక్స్ లో అన్ని భాషల్లోనే కురుప్ అందుబాటులో ఉంటుందని సమాచారం అందుతోంది. పెద్ద ఎత్తున ఈ సినిమా ను నెట్ ఫ్లిక్స్ లో జనాలు చూస్తారా అనేది చూడాలి. ఎందుకంటే అమెజాన్ ఇతర ఓటీటీలతో పోల్చితే ఇండియాలో నెట్ ఫ్లిక్స్ మార్కెట్ తక్కువగా ఉంది. ఎక్కువ కంటెంట్ ను అందిస్తున్నా కూడా తక్కు మొత్తం లోనే ఆ ఓటీటీ కి సబ్ స్క్రైబర్స్ ఉన్నారు. ఈమద్య కాలంలో సబ్ స్క్రిప్షన్ చార్జీలు తగ్గించడం వల్ల నెట్ ఫ్లిక్స్ కు భారీగా ఖాతాదారులు పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# ఆట కంటే ఆటగాళ్లెవరూ గొప్ప కాదు.. టీమిండియా కెప్టెన్ల వ్యవహారంపై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు



టీమిండియా కెప్టెన్ల(విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ) వ్యవహారంపై సోషల్మీడియా వేదికగా రకరకాల వార్తలు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆట కంటే ఆటగాళ్లు గొప్పవాళ్లేమీ కాదంటూ రోహిత్, విరాట్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రోహిత్ అయినా విరాట్ అయినా బీసీసీఐ నిర్ణయాన్ని గౌరవించి, దానికి కట్టుబడి ఉండాలన్న అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. భారత క్రికెట్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఈ వ్యవహారాన్ని బీసీసీఐ సీరియస్గా తీసుకోవాలని సూచించారు. కాగా, టీమిండియా వన్డే కెప్టెన్గా రోహిత్ శర్మను నియమిస్తూ బీసీసీఐ ప్రకటించిన అనంతరం రోహిత్, విరాట్ల మధ్య గ్యాప్పై సోషల్మీడియాలో రకారకాల కథనాలు ప్రచారమయ్యాయి. అయితే, ఈ విషయమై తాజాగా విరాట్ స్పందించాడు. రోహిత్తో తనకెటువంటి విభేదాలూ లేవంటూ క్లారిటీ ఇచ్చాడు. రోహిత్ సారధ్యంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమంటూ ప్రకటించాడు. అయితే, ఈ సందర్భంగా కోహ్లి మరో బాంబ్ పేల్చాడు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించేముందు బీసీసీఐ బాస్ గంగూలీ తనను సంప్రదించాడన్న వార్తలు అవాస్తవమని, వన్డే కెప్టెన్సీ తొలగింపుపై చివరి నిమిషంలో నాకు సమాచారమిచ్చారని, ఈ విషయంలో బీసీసీఐ తనతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదని మరో చర్చకు తావిచ్చేలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

## రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్పై కోహ్లి ప్రశంసలు.. వారికి నా మద్దతు ఉంటుంది!

టీమిండియా పరిమిత ఓవర్ల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్కోచ్ రాహుల్ ద్రవిడ్పై టెస్టు సారథి విరాట్ కోహ్లి ప్రశంసలు కురిపించాడు. భారత క్రికెట్ స్థాయిని మరో మెట్టు ఎక్కించే క్రమంలో వారిద్దరికీ తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నాడు. కాగా టీ20 వరల్డ్కప్-2021 టోర్నీ ముగిసిన తర్వాత టీమిండియాలో పెను మార్పులు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. మెగా ఈవెంట్ తర్వాత హెడ్కోచ్ పదవి నుంచి రవిశాస్త్రి తప్పుకోగా.. మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ ఆ బాధ్యతలు చేపట్టాడు. అదే విధంగా కోహ్లి స్థానంలో తొలుత టీ20 ఫార్మాట్ పగ్గాలు అందుకున్న హిట్మ్యాన్.. వన్డే సారథిగా కూడా నియమితుడయ్యాడు. అంతేగాక టెస్టు వైస్ కెప్టెన్గా ప్రమోషన్ పొందాడు. ఈ క్రమంలో వీరిరువురి మధ్య విభేదాలు తలెత్తాయని, అందుకే దక్షిణాఫ్రికా వన్డే సిరీస్కు కోహ్లి అందుబాటులో ఉండటం లేదంటూ వార్తలు వెలువడగా.. కోహ్లి వాటిని ఖండించాడు. ఈ మేరకు బుధవారం వర్చువల్ సమావేశంలో మాట్లాడుతూ... తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశాడు. రోహిత్ కెప్టెన్సీలో ఆడటంలో తనకు ఎలాంటి ఇబ్బంది లేదని, అతడొక మంచి కెప్టెన్ అని కితాబిచ్చాడు. "జట్టు సరైన దిశలో నడిచే విధంగా నా వంతు సాయం నా బాధ్యత. కెప్టెన్ కాకముందు కూడా నేను అలాగే ఉన్నా. ఇప్పుడు కూడా అంతే.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190